# దేశం కోసం పోరాడిన వారిని విస్మరించిన కాంగ్రెస్

- శంకర్ నారాయ ను పట్టించుకోని ఆనాటి ప్రభుత్వం
- విమర్శలు గుప్పించిన ప్రధాని మోడీ
- సినిమా గురించి స్పందించిన అజయ్ దేవగణ్

**చండీఘడ్,ఏప్రిల్14 (సిద్దిపేట పవర్):** దేశం కోసం పోరాడిన ఎందరినో కాంగ్రెస్ పట్టించుకోలేదని ప్రధాని నరేంద్రమోదీ విమర్శించారు. కేరళకు చెందిన న్యాయవాది, స్వాతంత్ర్య సమరయోధుడు చెట్టూర్ శంకరన్ నాయర్‌ను ఉద్దేశించి ఆయన స్పందించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మాదిరిగానే కాంగ్రెస్ పార్టీ ధైర్యవంతుడైన జాతీయవాది అయిన శంకరన్ నాయర్‌ను పక్కనపెట్టింది. హరియాణా, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్‌లోని ప్రతి బిడ్డ శంకరన్ నాయర్ గురించి తెలుసుకోవాలని మోదీ అన్నారు. హస్తం పార్టీ వారసత్వ రాజకీయాల్లోనే నిమగ్నమైపోయిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ కొందరు గొప్ప వ్యక్తులను నిర్లక్ష్యం చేసిందని వారిలో శంకర్ నాయర్ కూడా ఒకరని భాజపా నాయకుడు రాజీవ్ చంద్రశేఖర్ పోస్ట్ పెట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తాజా స్పందన వచ్చింది. 1919 జలియన్ వాలాబాగ్ ఊచకోత తర్వాత వైస్రాయ్ కార్యనిర్వాహక మండలికి నాయర్ రాజీనామా చేశారు. ఇదే అంశంపై ఇదివరకు సినీ నటుడు అక్షయ్ కుమార్ స్పందించారు. రాజకీయ నాయకులు 'కేసరి 2' ని ఉద్దేశించి చేసే కామెంట్స్ గురించి తాను మాట్లాడాలనుకోవడం లేదన్నారు. నేను చరిత్రకారుడిని కాదు. నటుడిని మాత్రమే. ఈ సినిమాపై ఎవరెవరో చెప్పే మాటలు వినాలనుకోవడం లేదు. మేము గొప్ప సినిమాను ప్రజలకు అందించాలనుకుంటున్నాం. అలాగే ఈ చిత్రాన్ని పుస్తకం ఆధారంగా తెరకెక్కించాం. జలియన్ వాలాబాగ్‌పై ఎన్నో కథలు విన్నాం. అన్ని విషయాల గురించి తెలుసుకున్న తర్వాతే దీన్ని రూపొందించాం. మా తాతయ్య ఈ ఊచకోతకు ప్రత్యక్ష సాక్షి. ఆయన చిన్నప్పటినుంచి దీని గురించి నాకు ఎన్నో కథలు చెప్పారు. అందుకే ఈ సినిమా నాకు చాలా ప్రత్యేకమైనది. అందుకే ఈ సినిమాలో భాగం కావాలనుకున్నాను అని తెలిపారు. అక్షయ్ ఈ సినిమాలో శంకరన్ నాయర్ పాత్రలో నటించారు. జలియన్ వాలాబాగ్ ఊచకోత తర్వాత బ్రిటీష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడిన న్యాయవాదిగా కనిపించనున్నారు.

# ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ

- మంత్రులు ఉత్తమ్, దామోదర వెల్లడి

**హైదరాబాద్,ఏప్రిల్14 (సిద్దిపేట పవర్):** అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్సీ వర్గీకరణ జీవో విడుదల చేసినట్లు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ అన్నారు. ఏప్రిల్ 14 నుంచి ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని ఈ సందర్భంగా చెప్పారు. ఎస్సీ వర్గీకరణ జీవోను విడుదల చేసిన మంత్రివర్గం.. తొలికాపీని సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం తొలి నుంచి ప్రయత్నం వేగవంతం చేశామని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ అన్నారు. వర్గీకరణ అమలు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టిస్తుందని చెప్పారు. 15 శాతం రిజర్వేషన్లలో అందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు అమలు చేస్తామని.. ఇవాళ్టి నుంచి భారీ స్థాయిలో నోటిఫికేషన్లు ఇవ్వనున్నామని చెప్పారు. వర్గీకరణ గురించి గతంలో ఎవరూ పట్టించుకోలేద.. తమ ప్రభుత్వం వచ్చాకే వర్గీకరణ పూర్తైందని అన్నారు. సోషల్ జస్టిస్ కు కాంగ్రెస్ కట్టుబడి ఉన్నదనేదానికి నిదర్శనం అని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అంశంలో కేబినెట్ కమిటీవేసి ముందుకు వెళ్లినట్లు మంత్రి దామోదర తెలిపారు. ఏకసభ్య కమిషన్ నియమించి నిష్పాక్షింగా రిపోర్టు ఇచ్చినట్లు చెప్పారు. 90 రోజుల్లో షమీమ్ అక్తర్ కమిటీ రిపోర్టు ఇచ్చిందని అన్నారు. వర్గీకరణ అంశంలో కొన్ని వేల విజ్ఞప్తులు వచ్చాయని.. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్నట్లు ఈ సందర్భంగా మంత్రి దామోదర తెలిపారు.

# చంపినోడే సంతాప సభ పెట్టినట్లుంది

- హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**హైదరాబాద్,ఏప్రిల్14 (సిద్దిపేట పవర్):** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పండుగలా నిర్వహించాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశించడం హాస్యాస్పదమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. ''కాంగ్రెస్ తీరు ఎట్లుందంటే చంపినోడే సంతాప పెట్టినట్లుగా ఉంది''అని పేర్కొన్నారు. అంబేద్కర్‌ను అడుగడుగునా అవమానించిందే కాంగ్రెస్. ఆయనపై కుట్ర చేసి రెండుసార్లు ఓడించిందే కాంగ్రెస్. ఆయనకు భారతరత్న ఇవ్వకుండా అవమానించడమే కాకుండా ఆయననను ఓడించిన వ్యక్తికి పద్మభూషణ్ ప్రదానం చేసిందే కాంగ్రెస్. అట్లాంటి పార్టీ ఇయాళ అంబేద్కర్ జయంతిని పండుగలా నిర్వహించాలనడం సిగ్గుచేటు. తక్షణమే బడుగు, బలహీనవర్గాల ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ క్షమాపణ చెప్పాలి''అని వ్యాఖ్యానించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా 120 దేశాల్లో ఉత్సవాలను నిర్వహిస్తున్నాం. అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధి చేయడమంటే ఆయన జీవిత చరిత్రను గుర్తు చేయడం, ఆయన బాటలో నడవడమే. అణగారిన వర్గాల ఆత్మగౌరవ పతాక అంబేద్కర్. ఆయన జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం. ఒక్కపూట తింటూ ఉన్నత చదువు కోసం తన పదేళ్ల జీవితాన్ని బరోడా మహారాజ్ వద్ద ఫణంగా పెట్టి చదువు గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేసిన మహోన్నతుడు అంబేద్కర్. అంబేద్కర్ భిక్షవల్లే ప్రధాని కాగలిగానని మోదీ అన్నారంటే వారి గొప్పతనం ఏమిటో అర్థం చేసుకోవచ్చు. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని పార్టీ రాష్ట్ర కార్యాలయానికి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్, సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ జీ, పార్టీ ముఖ్య నేతలతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో జరిగిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.

# సన్నబియ్యంతో ఊరంతా పండగ

- ఇల్లాలు లక్ష్మిని అభినందిస్తూ ట్వీట్

**హైదరాబాద్,ఏప్రిల్14 (సిద్దిపేట పవర్):** ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడంతో సంతోషంలో ఓ ఇల్లాలు తన చుట్టుపక్కల వారికి బంతి భోజనం పెట్టి ఆనందాన్ని ప్రకటించింది. ఇది కాస్తా సిఎం రేవంత్ దృష్టిలో పడడంతో ఆయన ఆ ఇల్లాలును అబినందించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోంది కాంగ్రెస్ సర్కార్. రేషన్‌కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కూడా కాంగ్రెస్ హామీ అమల్లోకి వచ్చింది. ఇటీవల భద్రాచలంలో సిఎం ఓ పేద ఇంట్లో సన్నబియ్యంతో వండిన భోజనం రుచి చూశారు. తాజాగా సిద్ధిపేట జిల్లాకు చెందిన ఓ మహిళకు కూడా రేషన్‌కార్డు ద్వారా సన్న బియ్యం వచ్చింది. దీంతో ఎంతో ఆనందం వ్యక్తం చేసిన ఆ మహిళ.. తన ఆనందాన్ని నలుగురితో పంచుకోవాలని అనుకుంది. అనుకున్నదే తడవుగా తన చుట్టుపక్కల వారికి బంతిభోజనం పెట్టింది. ఈ విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు చేరింది. దీంతో లక్ష్మిని సిఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ తెలియజేశారు. 'సిద్ధిపేట జిల్లా అక్బర్ పేట గ్రామానికి చెందిన కూతురి లక్ష్మికి నా ప్రత్యేక అభినందనలు. తనకు వచ్చిన 24 కిలోల సన్న బియ్యంతో ఆమె ఊరందరికి సహపంక్తి భోజనం పెట్టి, ఈ పథకం పేదల జీవితాల్లో ఎంతటి ఆనందాన్ని నింపిందో చెప్పే ప్రయత్నం చేసింది. సన్నబియ్యం లబ్ధిదారులే మా ప్రభుత్వ బ్రాండ్ అంబాసిడర్లు' అంటూ సీఎం రేవంత్ ట్వీట్ చేశారు. అంతేకాకుండా లక్ష్మి చేసిన పనికి నెటిజన్లు కూడా ఆమెను అభినందిస్తున్నారు.

## అంబేడ్కర్‌కు ఘనంగా నివాళి

భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రముఖులు ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. ట్యాంక్ బండ్ వద్ద ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి నముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన వారిలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ,ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ట్యాంక్‌బండ్‌వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దళిత సంఘాలు, పలువురు నేతలు అంబేద్కర్‌కు నివాళి అర్పించారు.

## అవగాహన పెంచుకోండి

భూ భారతి, ఇందిరమ్మ ఇండ్లు, తాగు నీటి సరఫరా అంశాల్లో నిర్లక్ష్యం సహించబోమని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ఎక్కడా లోపాలు జరగకుండా చర్యలు తీసుకోండి.. భూ భారతి చట్టంపై కలెక్టర్లకు పూర్తి అవగాహన ఉండాలని అన్నారు.. జిల్లాలోని ప్రతీ మండలంలో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులకు కలెక్టర్లు హాజరు కావాల్సిందే.. చట్టంపై ప్రజలకు సరళంగా వివరించాలి. తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోండని అధికారులను ఆదేశించారు.

# దొరలకు,భూస్వాములకు అనుకూలంగా ధరణి

- రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి వెల్లడి

**హైదరాబాద్,ఏప్రిల్14 (సిద్దిపేట పవర్):** గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ రైతులకు ప్రయోజనకరంగా లేదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. దొరలకు, భూస్వాములకు అనుకూలంగా ధరణి పోర్టల్‌ను రూపొందించారని విమర్శించారు. 'భూ భారతి' పోర్టల్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రైతులకు కంటి మీద నిద్రలేకుండా చేసే చట్టం చేసిందని ఆరోపించారు. ధరణి ఆరాచకాల ఫలితం అసెంబ్లీ ఎన్నికల్లో కనిపించింది. ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రజలకు ఉపయోగపడే పోర్టల్ తెచ్చాం. ప్రజలు ఆమోదించని చట్టం కాబట్టే.. ధరణిని పక్కన పడేశాం. కలెక్టర్ దగ్గర ఉన్న అధికారాలను వికేంద్రీకరణ చేశాం. వివిధ రాష్ట్రాల్లోని భూచట్టాలన్నింటినీ అధ్యయనం చేసి.. ఉత్తమ చట్టం రూపొందించాం. హరీశ్‌రావు వంటి నేతల సూచనలు కూడా స్వీకరించాం. ముసాయిదాను మేధావులు, రైతుల ముందు పెట్టామని పొంగులేటి తెలిపారు. దొరల కోసం నాడు కేసీఆర్ ధరణి తెచ్చారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. ధరణితో సామాన్యులు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని చెప్పారు. ఆనాటి దొరలు తెచ్చిన చట్టం వారి స్వార్థం కోసం తెచ్చారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చాక ధరణిని బంగాళాఖాతంలో వేస్తామన్నం..వేశామన్నారు. ధరణితో కంటిమీద కుణుకులేకుండా చేశారన్నారు. కేసీఆర్ పేరుకు ధరణి చట్టం తెచ్చారు కానీ రూల్స్ లేవన్నారు. దొరకు తెల్లవారుజామున ఏ ఆలోచన వస్తే అదే రూల్ అని సెటైర్ వేశారు. వీవీఆర్వో, వీఆర్ ఏలు చెప్పినట్టు వినలేదని కేసీఆర్ అందరినీ తొలగించారు. భూభారతి చట్టంతో అధికారులు అహర్నిశలు కష్టపడ్డారు. కలెక్టర్ల దగ్గరున్న కొన్ని పవర్స్‌ను కింది అధికారులకు ఇచ్చాం. పలు రాష్ట్రాల్లో ఉన్న భూచట్టాలను అధ్యయనం చేసి..చట్టాన్ని రూపొందించాం. 2020 చట్టం చేయకముందు రైతులు సంతోషంగా ఉన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉన్న రైతుల కోసం కష్టపడ్డాం. నాలుగు మండలాల్లో పైలట్ ప్రాజెక్ట్ గా అమలు చేస్తున్నాం. ఏప్రిల్ 17 నుంచి రెవెన్యూ అధికారులే మీ గ్రామాలకు వచ్చి సమస్యలు పరిష్కరిస్తారు. మే మొదటి వారంలో ప్రతి జిల్లాలో ఒక మండలాన్ని పైలట్ ప్రాజెక్ట్ గా చేస్తాం.



# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత

మొదటి పేజీ తరువాయి

కొనసాగించనున్నారు. ఈ వర్గీకరణ సామాజిక న్యాయానికి, సమతా స్థాపనకు దోహదపడుతుందని ప్రభుత్వం అభిప్రాయపడుతోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం సాగిన పోరాటానికి నేడు చట్టబద్ధత లభించింది. ఇది బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగడంలో ముఖ్యమైన అడుగని అన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో పేదలకు మెరుగైన అవకాశాల కల్పన కోసం ప్రభుత్వం చురుకుగా పనిచేస్తుందని తెలిపారు. అలాగే, ప్రభుత్వం చేపట్టిన పలు ప్రజాహిత పథకాలపై ఆయన వివరించారు. యంగ్ ఇండియా స్కూళ్ల ద్వారా నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. రైతులు, రైతు కూలీలకు ఎకరాకు రూ.12 వేలు ఆర్థిక భరోసాగా అందిస్తున్నామని తెలిపారు. పేదల ఆత్మగౌరవ ప్రతీకగా ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని ప్రారంభించామని, భూమిపై హక్కుల కోసం భూభారతి పథకానికి శ్రీకారం చుట్టామని వివరించారు. ఈ నిర్ణయాలు తెలంగాణలోని ఎస్సీ వర్గాలకు సామాజిక, ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రగతిపథంలో ముందడుగు వేయడం అని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గిగ్ అండ్‌ప్లాట్‌ఫామ్ వర్కర్స్‌కు రక్షణ

- ముసాదయిదా బిల్లు రూపకల్పనకు సిఎం ఆదేశం

**హైదరాబాద్,ఏప్రిల్14 (సిద్దిపేట పవర్):** గిగ్ అండ్‌ప్లాట్ ఫామ్ వర్కర్స్' కు మేడే సందర్భంగా ప్రభుత్వం శుభవార్త అందించబోతోంది. వారి రక్షణకు చర్యలకు ఉపక్రమించింది. ఈ మేరకు బిల్లు ముసాయిదా సిద్ధం చేయాలని కార్మిక శాఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. గిగ్ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించేలా బిల్లు రూపొందించాలన్నారు. గిగ్ వర్కర్ల భద్రతపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. వారికి బీమా, ఇతర హక్కులు కల్పించేలా బిల్లు ఉండాలన్నారు. బిల్లు ముసాయిదాను ఆన్‌లైన్‌లో పెట్టాలని.. ప్రజల అభిప్రాయాన్ని సేకరించాలని సీఎం ఆదేశించారు. సూచనలను తీసుకొని, వాటిని పరిశీలించి తుది ముసాయిదాను రూపొందించాలని అధికారులను రేవంత్ రెడ్డి ఆదేశించారు. గిగ్‌వర్కర్ల చట్టంలో కార్మికుల భద్రతకు అధిక ప్రాధాన్యమివ్వాలన్నారు. కంపెనీలు, అగ్రిగేటర్లను సమన్వయం చేసేలా కొత్త చట్టం ఉండాలని చెప్పారు. ఈ నెల 25 నాటికి బిల్లు తుది ముసాయిదాను సిద్ధం చేయాలన్నారు. మే డే రోజున చట్టం అమల్లోకి తెచ్చేలా ఏర్పాట్లు చేయాలని కార్మిక శాఖ ఉన్నతాధికారులను సీఎం ఆదేశించారు.

# పర్యావరణ విధ్వంసంలో కాంగ్రెస్ బిజీ

మొదటి పేజీ తరువాయి

జీవించి ఉన్నప్పుడు, ఆ పార్టీ ఆయన్ను పదే పదే అవమానించిందని మండిపడ్డారు. రెండుసార్లు ఎన్నికల్లో ఓడిపోయేలా చేసిందని ఆగ్రహించారు. వ్యవస్థ నుంచి ఆయన్ను దూరంగా ఉంచేందుకు కుట్రలు చేసిందని ధ్వజమెత్తారు. అంబేద్కర్ మరణం తర్వాత, ఆయన జ్ఞాపకాలను తుడిచిపెట్టడానికి ప్రయత్నించారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. బాబాసాహెబ్ సమానత్వం కోసం నిలబడ్డారని, కానీ కాంగ్రెస్ దేశవ్యాప్తంగా ఓటు బ్యాంకు రాజకీయాల వైరస్‌ను వ్యాప్తి చేసిందని ఆరోపించారు. అందుకే వక్ఫ్ సవరణ చట్టం2025ను వ్యతిరేకిస్తూ మత ఛాందసాన్ని పెంచి పోషిస్తోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఓబీసీలను రెండో తరగతి పౌరులుగా మార్చారని ప్రధాని మోదీ ఆరోపించారు. రిజర్వేషన్ల ప్రయోజనాలు ఎస్సీ, ఎస్టీ, బీసీల వర్గాలకు చేరాయో లేదో తెలుసుకునే విషయాన్ని సైతం కాంగ్రెస్ ఎప్పుడూ పట్టించుకోలేదని మండిపడ్డారు. అధికారం పొందేందుకు రాజ్యాంగాన్ని ఓ ఆయుధంగా కాంగ్రెస్ మార్చిందని ధ్వజమెత్తారు. ఎమర్జెన్సీ సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి అప్పటి కాంగ్రెస్ ప్రధాని.. రాజ్యాంగ స్ఫూర్తిని చంపేశారని విమర్శించారు. రాజ్యాంగం గురించి హస్తం పార్టీ నేతలు పదేపదే మాట్లాడతారని, కానీ దాన్ని ఎప్పుడూ అమలు చేయలేదని చురకలు అంటించారు. వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ వైఖరిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దుయ్యబట్టారు. ముస్లిం ఛాందసవాదులను బుజ్జగించడం మాత్రమే కాంగ్రెస్‌కు తెలుసునని, కొత్త చట్టాన్ని కాంగ్రెస్ వ్యతిరేకించడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ స్వప్రయోజనాల కోసం వక్ఫ్ చట్టంలోని రూల్స్‌ను మార్చేసిందని ఆరోపించారు. ముస్లింలపై అంత ప్రేముంటే పార్టీ అధ్యక్షుడి పదవి ముస్లింలకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో 50 శాతం టిక్కెట్లు వారికే ఇచ్చి, వారు గెలిచి ఉంటే తమ అభిప్రాయాలను వారు వ్యక్తం చేసి ఉండేవారు కాదా అని నిలదీశారు. ఎవరికీ మంచి చేయరాదన్నదే కాంగ్రెస్ ఉద్దేశమని అన్నారు. వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ చేస్తున్న నిరసనలపై ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో వక్ఫ్ రూల్స్‌ను తమ స్వార్థానికి మార్చేసిందని ఆరోపించారు. అధికారం కోసం పవిత్రమైన రాజ్యాంగాన్ని ఆయుధంలా వాడుకుంటూ.. ఓటు బ్యాంకు వైరస్‌ను వ్యాప్తి చేసిందని అన్నారు. ముస్లింలకు మద్దతుగా నిరసనలు చేపడుతున్న కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో ఎందుకు వారికి పార్టీలో ఉన్నత స్థానాలను ఇవ్వలేదని ప్రశ్నించారు. ముస్లిం అభ్యర్థులకు 50 శాతం ఎన్నికల టిక్కెట్లను ఎందుకు రిజర్వ్ చేయలేదని నిలదీశారు. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో ఈ విమానాశ్రయం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ పాటించిన విధానాలే తమ ప్రభుత్వానికి స్ఫూర్తినిస్తున్నాయన్నారు. కానీ.. దేశ ప్రజల కోసం ఆయన రూపొందించిన రాజ్యాంగాన్ని కాంగ్రెస్ అధికారం పొందేందుకు ఒక సాధనంగా వాడుకుంటోందని విమర్శించారు. ఇందిరాగాంధీ హయాంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి రాజ్యాంగ స్ఫూర్తిని హత్య చేశారని దుయ్యబట్టారు. రాజ్యాంగ విలువల గురించి ప్రసంగాలు చేసే ప్రతిపక్ష నాయకులు ఎప్పుడూ వాటిని పాటించలేదని అన్నారు. పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం, 2025 ఇటీవల అమల్లోకి వచ్చింది. కాగా కేంద్రం తీసుకొచ్చిన కొత్త వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని ముస్లిం సంఘాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై విపక్ష పార్టీల ఎంపీలు, ముస్లిం సంఘాల ప్రతినిధులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. మొత్తం 15 పిటిషన్లు దాఖలు కాగా.. వీటిపై సర్వోన్నత న్యాయస్థానం ఏప్రిల్ 16న విచారణ జరపనుంది. మరోవైపు వక్ఫ్ సవరణల చట్టం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని, ఇది 14, 25, 26 ఆర్టికల్స్‌ను పూర్తిగా ఉల్లంఘించడమే అవుతుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. పలు రాష్ట్రాల్లో ముస్లింలు దీనికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపడుతున్నారు. పశ్చిమబెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో జరిగిన ఆందోళనల్లో ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. పరిస్థితులు అదుపుతప్పడంతో 110 మందికి పైగా ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# గచ్చిబౌలి భూముల్లో చెట్లను నరకలేదు

మొదటి పేజీ తరువాయి

ఉన్న ఇష్యూపై ప్రధాని మోడీ ఎందుకు మాట్లాడారని నిలదీశారు. కంచ గచ్చిబౌలిలో అసలు అటవీ భూమి లేదన్నారు. కంచ గచ్చిబౌలి భూములపై బీజేపీ నేతలు తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నారని.. వాస్తవాలను మేం కోర్టు ముందు ఉంచుతామని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వాలను బద్నాం చేయకండని హితవు పలికారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతోందని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారాన్ని ఉద్దేశించి ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలకు టీపీసీసీ మహేష్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. హెచ్‌సియూలో ప్రధాని మోడీ ప్రారంభించిన 5 బిల్డింగులకు అనుమతులు లేవని.. మున్సిపల్, అటవీ, పర్యావరణ పర్మిషన్లు లేకుండానే లేకుండా భవనాలు నిర్మించారని అన్నారు. అలాగే.. మోడీ ఎన్నికల ర్యాలీల కోసం బీజేపీ లక్షల చెట్లను నరికేసిందని ఆరోపించారు. ఐదేండ్లలో 1.09 లక్షల చెట్లు తొలగించామని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వమే చెప్పిందని గుర్తు చేశారు. అంబానీ, అదానీల కోసం బీజేపీ వేల చెట్లను నరికేందన్నారు. చెట్లను నరకడం బీజేపీ సంస్కృతి అని.. చెట్లను నాటడం కాంగ్రెస్ ప్రభుత్వ విధానమన్నారు. ప్రధాని మోడీ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని.. ఆయన గతం మర్చిపోయి మాట్లాడుతున్నారని విమర్శించారు. అంతకుముందు హర్యానాలో ప్రధాని మోడీ మాట్లాడుతూ.. అడవులపై బుల్డోజర్లను నడిపించడంలో తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ బిజీగా ఉందంటూ కంచ గచ్చిబౌలి భూములను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తాము పర్యావరణాన్ని కాపాడుతుంటే వాళ్లు నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతున్నారని ఆరోపించారు. గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చాక ప్రకృతిని ధ్వంసం చేస్తూ వన్యప్రాణులను చంపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



# మద్యం కుంభకోణంలో సిట్ దర్యాప్తు ముమ్మరం

మొదటి పేజీ తరువాయి

చేస్తోంది. హైదరాబాద్‌లోని మూడు ప్రాంతాల్లో సిట్ అధికారులు తనిఖీలు చేపట్టారు. కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డికి ఇప్పటివరకు మూడుసార్లు నోటీసులు ఇచ్చినా ఆయన బేఖాతరు చేశారు. విచారణకు రాకుండా పరారయ్యారు. మద్యం కేసులో విచారణకు హాజరుకావాలంటూ మార్చి 28, 29వ తేదీల్లో వరుసగా రెండుసార్లు సిట్ నోటీసులిచ్చినా ఆయన పట్టించుకోలేదు. ఈ కేసులో తనకు ఏ ప్రాతిపదికన నోటీసులిచ్చారో చెప్పాలంటూ .. సిట్ నోటీసుల్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేశారు. వాటిలో తాము జోక్యం చేసుకోబోమని కోర్టు స్పష్టం చేసింది. న్యాయస్థానం ఆదేశాల మేరకు విచారణకు హాజరయ్యేందుకు రాజ్ కసిరెడ్డికి తగినంత సమయమిస్తూ ఏప్రిల్ 9న విచారణకు రావాలంటూ ఏప్రిల్ 5న సిట్ అధికారులు మూడోసారి నోటీసులిచ్చారు. ఈసారి కూడా ఆయన విచారణకు రాలేదు. ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసేసి పరారైపోయారు.

# పటిష్ట రాజ్యాంగానికి పునాది వేసిన అంబేడ్కర్

మొదటి పేజీ తరువాయి

ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేటీఆర్.. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు అంబేద్కర్ ఆలోచనలే కారణమన్నారు. ప్రజాస్వామ్యంలో మంద బలంతో అవతలివారి గొంతు నొక్కేయడం ఉండకూడదని అందరితో కొట్లాడి కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు ఉన్న రాష్ట్రం అనుమతి ఉండాల్సిన అవసరం లేదని పేర్కొంటూ రాజ్యాంగంలో ఆర్టికల్ 3ని పొందుపర్చారన్నారు. మనం ఇప్పుడు తెలంగాణలో మాట్లాడుతున్నామంటే దానికి కారకుడు ఒకేఒక్కరు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని చెప్పారు. బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదన్నారు.

అంబేద్కర్‌ను కొన్ని వర్గాలకు మాత్రమే పరిమితమని, దళిత బిడ్డ కాబట్టి దళిత జాతికి మాత్రమే నాయకుడు అన్నట్టుగా కొందరు ఆయనను తక్కువ చేసే ప్రయత్నం చేస్తారు. స్వాతంత్యం కోసం మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, వారితో పాటు కొట్లాడిన వేలాది లక్షలాది మంది ఎలాగైతే కీలకపాత్ర పోషించారో, స్వాతంత్ర్యానంతరం ఆధునిక భారతావనికి అంబేద్కర్ పునాది వేసిన అద్భుతమైన నాయకుడు అంబేద్కర్. దేశానికి స్వతంత్రం వచ్చినప్పుడు చిన్న చిన్న రాష్ట్రాలు ఉండేవి. ఎన్ని భాషలు, మతాలు, కులాలు, ఉపకులాలు, సంస్కృతులు ఉండేవి. నలుగురు కలిసిఉండటం కష్టం. ఇన్ని వైవిధ్యాలున్న ఈ దేశాన్ని శాశ్వతంగా సుదీర్ఘ కాలం కలిసిఉండాలంటే ఏం చేయాలని అంబేద్కర్, డాక్టర్ ఫజల్ అలీ వంటి మేధావులు ఆలోచించి భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటుకు ఆలోచన చేశారు. ఆ సమయంలోనే ఒక రాష్ట్రంలో ఒక భాష ఉండాలనేది మంచి ఆలోచనే, కానీ కచ్చితంగా ఒక భాషకు ఒక రాష్ట్రం ఉండాలనడం తప్పు. ఒక భాషకు నాలుగైదు రాష్ట్రాలు ఉండొచ్చు. పరిపాలనా సౌలభ్యం చిన్న రాష్ట్రాలు ఉంటే తప్పులేదని ఆలోచన చేసిన నాయకుడు బాబాసాహెబ్ అంబేద్కర్. నాడు అంబేద్కర్ నాయకత్వంలో రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలనే మనం పాటిస్తున్నాం. 78 ఏండ్ల తర్వాత కూడా రాజ్యాంగమే మనలను కాపాడుతున్నది. దేశంలో అందరూ బాగుండాలన్నదే అంబేద్కర్ ఆలోచన అన్నారు. అంబేద్కర్ నమ్మిన సిద్ధాంతం బోధించు, సమీకరించు, పోరాడు అనే తత్వాన్ని అర్థం చేసుకుని, ఆచరణలో పెట్టిందే కేసీఆర్. పార్టీ పెట్టిన మొదటి రోజు నుంచి లక్షల సంఖ్యలో ప్రజలను సమీకరిస్తూ, వారికి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను బోధిస్తూ, వివరిస్తూ, తెలంగాణకు అన్యాయం జరిగితే పోరాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఆధారంగా రాష్ట్రాన్ని సాధించిన మహానాయకుడు కేసీఆర్. అలా సాధించుకున్న రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా కార్యక్రమాలు అమలుచేశారు. బిఆర్ఎస్ హయాంలో ప్రభుత్వంలో వేలాది మంది పిల్లలను అమెరికా పంపించాం, లక్షలాది పిల్లలను పటిష్టమైన పునాదివేశాం. 1022 పాఠశాలలు పెట్టి, ఒక్కో విద్యార్థిపై నెలకు రూ.10 వేలు, సంవత్సరానికి లక్షా 25 వేలు ఖర్చుపెట్టి ప్రపంచంతో పోటీ పడేలా తయారుచేసి అంబేద్కర్ ఆలోచనను కేసీఆర్ ఆచరణలో పెట్టిన నాయకుడు కేసీఆర్. గురుకులాలు మాత్రమే కాదు, పదేండ్ల కాలంలో 7 వేల మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.25 లక్షలు ఇచ్చి విదేశి విద్య అభ్యసించడానికి తెలంగాణ నుంచి పంపించాం. రాజకీయాల్లో అప్పుడుఅప్పుడు ఓడుతాం.. గెలుస్తాం. అవన్నీ ఒక విషయం కాదు. కానీ కేసీఆర్ లాంటి సాహసి, స్వాప్నికుడు, దమ్మున్న నాయుడు మాత్రమే దళితబంధులాంటి కార్యక్రమాన్ని ఆలోచన చేయగలుగుతాడు. రాజకీయాలు ఆలోచించి లాభనష్టాలు బేరీజు వేసుకుని ఇస్తే సీట్లు వస్తయా, ఇయ్యకపోతే సీట్లు వస్తయా అని ఆలోచించేటోనికి అర్థంకూడా కాదు. ఎందుకంటే ఒక రైతుబంధు పెట్టాలన్నా ఖలేజా ఉండాలి. దళితబంధు పెట్టాలన్నా, పేదవాడికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టిస్తామని చెప్పాలన్నా దమ్ముండాలి. ఆ దమ్మున్న నాయకుడే కేసీఆరే. వెయ్యి మైళ్ల ప్రయాణం కూడా ఒక్క అడుగుతోనే మొదలైతది. ఆ వెయ్యి మైళ్ల ప్రయాణానికి భారతదేశ స్వాతంత్ర్యానంతరం మొదటిసారి ఒక స్వాప్నికుడిలా ఆలోచించి దళితులు ధనికులు ఎందుకు కావొద్దని ఆలోచించిన నాయకుడు కేసీఆర్. దళితబంధు పథకంతో లక్షలాది మంది జీవితాలను మార్చలేకపోవచ్చు. కేసీఆర్ లాంటి నాయకుడి చేతిలో అపరిమితమైన వనరులు ఉంటే చాలా చేస్తుండే. కానీ పరిమితమైన వనరులతో ఉన్నంతలో ఏడాదికి ఇన్ని వేలమందికి అని దళితబంధు పథకం తెచ్చినం. దానికి విపరీత అర్థాలు తీసి కొందరు చిల్లరగాళ్లు రాజకీయ లబ్ధి పొందొచ్చు. కానీ దళితబంధులాంటి పథకం ప్రవేశపెట్టినందుకు కేసీఆర్ సైనికుడిగా గర్వపడుతున్నా. వారికి సెల్యూట్ చేస్తున్నా. అంబేద్కర్ పేరువాడుకుని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని అడగాలి. ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ పేరుతో దళితులకు రూ.12 లక్షలు ఇస్తామని చేవెళ్లలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో చెప్పించారు. ఇప్పుడు రేవంత్ రెడ్డిని అడుగుతున్నా రెండు బడ్జెట్లు పెట్టినవ్. ఇంకెప్పుడిస్తవ్ అంబేద్కర్ అభయ హస్తం. రూ.12 లక్షలు కాదుకదా రూ.12 కూడా ఇవ్వడని అందరికీ అర్థమైపోయింది. డబుల్ బెడ్‌రూమ్ పథకం కింద ఎస్సీ ఎస్టీలకు రూ.6 లక్ష ఇస్తానని చెప్పిండు. బాబాసాహెబ్ జయంతి సందర్భంగా నీ రూ.6 లక్షల మాట ఏమైందని అడుగుతున్నా. ఖర్గే ఎక్కడున్నడు, రాహుల్ గాంధీ ఎక్కడున్నడు. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో మీరు చెప్పిన కథలన్నీ ఏమైనయ్. ఎస్సీ, ఎస్టీలకు 28 శాతం ప్రభుత్వ కాంట్రాక్టుల్లో వాటా కలిపిస్తామని చెప్పారు.. ఇకెందుకు చేయలేదు రేవంత్ రెడ్డి?. అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామని చెప్పిన హామీ ఏమైంది?. ఎస్సీ, ఎస్టీలకు విద్యాజ్యోతిల పథకం కింద 10వ తరగతి పాస్ అయితే రూ.10 వేలు, ఇంటర్ పాస్ అయితే రూ.15 వేలు, గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే రూ.25 వేలు, పీజీ చేస్తే లక్ష, పీహెచ్డీలు చేస్తే రూ.5 లక్షలు ఇస్తామన్నారు.. ఏమైందని నేడు అడుగుతున్నా. రేవంత్ రెడ్డి దళిత సమాజానికి, ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. మోదీ ప్రభుత్వం పేదల వ్యతిరేక ప్రభుత్వం. పేదలకు రూ.2000 పెన్షన్ ఇస్తే, రుణమాఫీ చేస్తే, ఉచిత కరెంట్ ఇస్తే మోడీకి నచ్చదు కానీ రూ.16.50 లక్షల కోట్లు పెద్ద పెద్ద కార్పొరేట్లకు మాఫీ చేస్తే మోదీకి నచ్చుతుంది. తెలంగాణలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే బీఆర్ఎస్ పార్టీ తుఫాన్ వేగంతో అధికారంలోకి వస్తుందని కేటీఆర్ అన్నారు.



## జాతీయస్థాయి ఫుట్ బాల్ టోర్నమెంట్‌కు జహీరాబాద్ యువకుడు ఎంపిక

**సిద్ధిపేట పవర్:** జహీరాబాద్ పట్టణానికి చెందిన యువ క్రీడాకారుడు జాతీయస్థాయి ఫుట్ బాల్ టోర్నమెంట్‌కు ఎంపికయ్యాడు. స్థానిక పట్టణంలోని క్రిస్టియన్ కాలనీకి చెందిన అమృత్ టీచర్ కుమారుడు అలెక్స్ హోలీ ఫీల్డ్ (17) స్రవంతి జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుకుంటున్నాడు.ఈ క్రమంలో యువకుడు పట్టుదలతో ఫుట్ బాల్ ఆట ఆడుతూ ఎన్నో పథకాలను సాధించాడు. అతని ప్రతిభను గుర్తించిన జిల్లా అధికారులు ఉమ్మడి మెదక్ జిల్లా నుండి జాతీయస్థాయి ఫుట్ బాల్ టోర్నమెంట్‌కు ఎంపిక చేశారు. ఈ నెల 15 నుండి 21 వరకు మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న జాతీయ స్థాయి ఫుట్ బాల్ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు అలెక్స్ ఇవాళ శంషాబాద్ ఎయిర్ పోర్టు నుండి బయలుదేరి వెళ్లాడు. అలెక్స్ ఈ టోర్నమెంట్‌లో మరింతగా రాణించి కప్‌ను సాధించాలని తల్లిదండ్రులు, కళాశాల అధ్యాపకులు, స్నేహితులు ఆశాభావం వ్యక్తం చేశారు.



# కుర్మ జాతిని గౌరవించింది కేసీఆర్ ప్రభుత్వమే

**సిద్దిపేట పవర్:**

కుర్మజాతిని గౌరవించింది కేసీఆర్ ప్రభుత్వమే అని హరీశ్‌రావు అన్నారు. సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మునిసిపాలిటీ పరిధిలోని తెల్లాపూర్ గ్రామంలో గల బీరప్ప స్వామి దేవాలయంలో జరుగుతున్న జాతర మహోత్సవానికి హాజరై స్వామి వారిని హరీశ్‌రావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. మల్లన్న దేవున్ని కుల దైవంగా భావించే కుర్మలకే కొమురవెల్లి మల్లన్న దేవాలయ చైర్మన్ పదవి కేటాయించామని గుర్తుచేశారు.

మల్లన్నసాగర్ ప్రాజెక్టుతో మల్లన్న దేవుని పేరును చరిత్ర పుటల్లో నిలిపామని హరీశ్‌రావు గుర్తుచేశారు. మల్లన్న సాగర్, కాళేశ్వరం నుంచి ప్రజలకు తాగునీరు, సాగునీరు అందించి కరువులేకుండా తెలంగాణను సుభిక్షంగా పాలించిన ఘనత కేసీఆర్‌దే అని అన్నారు. మల్లన్నకు 10 ఏళ్లు పట్టువస్త్రాలు సమర్పించే అవకాశం తనకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.



## అంటరానితనం నిర్మూలనకు అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిది

**సిద్దిపేట పవర్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఇవాళ జహీరాబాద్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ కేంద్రాలతోపాటు ఆయా మండల కేంద్రాలు, గ్రామాల్లో సైతం అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాల వద్ద ఘనంగా నివాళులర్పించారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాల నాయకులతోపాటు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఉన్నతాధికారులు సైతం జయంతి వేడుకల్లో పాల్గొని అంబేద్కర్‌కు నివాళులర్పించారు. జహీరాబాద్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే కొనింటి మానిక్ రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమాజంలోని అంటరానితనాన్ని నిర్మూలించేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆయన రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేశారని కొనియాడారు. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రతిఒక్కరూ ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తట్టు నారాయణ, బీఆర్ఎస్ నాయకులు గుండప్ప ,విజయ్ కుమార్, నామ రవి కిరణ్, బండి మోహన్, మొయిజుద్దీన్, బీఆర్ఎస్వి నాయకులు రాకేష్, మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**సిద్దిపేట పవర్:** డాక్టర్ బాబాసాహేబ్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ.1 యాజమాన్యం ఆధ్వర్యంలో డీజీఎం పర్సనల్ డి. కిరణ్ బాబు అధ్యక్షతన జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఆర్జీ 1 ఏరియా జీఎం డీ లలిత్ కుమార్, ఆర్జీ 1 ఏరియా సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్, ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వేల్ఫేర్ అసోషియేషన్స్ నాయకులు హాజరయ్యారు.ముందుగా గోదావరిఖని ప్రధాన చౌరస్తా నుండి జీఎం కార్యాలయం వరకు మహిళా డప్పు కళాకారులు కోలాటం బృందం, డీజే తో భారీ ర్యాలీ నిర్వహించారు. జీఎం కార్యాలయ ఆవరణలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వివిధ శాఖల ఉన్నతాధికారులు పూల మాలలు వేసి నివాళులు అర్పించి, జెండా ఆవిష్కరించారు. అనంతరం బారీ కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భమును పురస్కరించుకుని సింగరేణి సాంస్కృతిక కళాకారులు మహిళల నృత్యాలు, గీతాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భముగా ఆర్జీ 1 ఏరియా, జీఎం డీ లలిత్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ తన జీవిత ఆశయ సాధనలో చిన్నప్పటి నుండి వివక్షకు గురై భవిష్యత్ తరాలకు తిరుగులేని భారత రాజ్యాంగాన్ని రచించి ప్రపంచ దేశాలకే ఆదర్శప్రాయంగా నిలిచారని తెలిపారు.

## పదేళ్లు పార్టీని కాపాడుకుంటే ఇదేనా మాకిచ్చే గౌరవం..

- **మంత్రి పదవిపై మంచిర్యాల ఎమ్మెల్యే అసంతృప్తి**

**సిద్దిపేట పవర్:** మంత్రి పదవి విషయంలో ఇప్పటికే మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతుండగా.. తాజాగా మరో ఎమ్మెల్యే కూడా నోరువిప్పాడు. మంత్రి పదవి విషయంలో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. అధిష్ఠానం తనకు అన్యాయం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.మంత్రివర్గంలో నాకు చోటు లేకుంటే.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు అన్యాయం చేసినట్టే అని కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానంపై ప్రేమ్‌సాగర్ రావు మండిపడ్డారు. ఆదివాసీలకు, పార్టీ కార్యకర్తలకు ఊపిరిగా నిలిచిన నాకే అన్యాయం చేస్తారా అని ప్రశ్నించారు. వేరే పార్టీలు తిరిగొచ్చిన వారికి పదవులు కావాలా? పదేళ్లు పార్టీని కాపాడుకుంటే ఇదేనా మాకిచ్చే గౌరవమని నిలదీశారు. ఇంద్రవెల్లి సభతో కాంగ్రెస్ పార్టీకి ఊపిరి పోశానని అన్నారు. మంత్రి పదవి విషయంలో మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తనకు అధిష్ఠానం మంత్రిపదవి ఇస్తానంటుంటే.. సీనియర్‌నేత జానారెడ్డి అడ్డం పడుతున్నారని ఆరోపించారు. ధర్మరాజులా ఉండాల్సిన వ్యక్తి.. ధ్రుతరాష్ట్రుడిలా వ్యవహరిస్తున్నారని తీవ్ర విమర్శలు గుప్పించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు చెందిన నేతలకు మంత్రివర్గంలో



చోటు కల్పించాలని అధిష్ఠానానికి జానారెడ్డి రాసిన లేఖపైనా రాజ్‌గోపాల్‌రెడ్డి మండిపడ్డారు. 30 ఏండ్లు మంత్రి పదవి అనుభవించిన జానారెడ్డికి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు మంత్రి పదవి ఇవ్వాలనే విషయం ఇప్పుడు గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు. భారత క్రికెట్ జట్టులో ఒక ఇంట్లో నుంచి ఇద్దరు క్రికెటర్లు ఉన్నట్టే... మంత్రివర్గంలో ఒకే కుటుంబం నుంచి ఇద్దరు మంత్రులుంటే తప్పా? ప్రశ్నించారు. మంత్రి పదవి అడుక్కుంటే వచ్చేది కాదని, కెపాసిటీతో వస్తుందని చెప్పారు. చం దూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గంలోనూ రాజగోపాల్‌రెడ్డి మంత్రి పదవిపై వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవి ఇచ్చే సమయంలో జానారెడ్డి అధిష్ఠానానికి లెటర్ పెట్టడంతో ప్రక్రియ మళ్లీ మొదటకు వచ్చిందని అసంతృప్తి వ్యక్తంచేశారు.

## అధిష్ఠానం మంత్రి పదవి ఇస్తానంటే ఎవరూ అడ్డుకోరు..

- **రాజగోపాల్ రెడ్డికి శంకర్ నాయక్ కౌంటర్..**

**సిద్దిపేట పవర్:** తనకు మంత్రి పదవి రాకుండా జానారెడ్డి అడ్డుకుంటున్నాడని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సంచలనంగా మారాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ శంకర్ నాయక్ స్పందించారు. మంత్రి పదవికి రాజగోపాల్ రెడ్డి అర్హుడే.. కాంగ్రెస్ అధిష్ఠానం పదవి ఇస్తానంటే ఎవరూ అడ్డురారని చెప్పారు. రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తానంటే అడ్డుకునే వ్యక్తిత్వం జానారెడ్డిది కాదని తెలిపారు.ఉమ్మడి నల్లగొండ జ్లిలాకు మూడో మంత్రి పదవి ఇస్తానంటే తాము కూడా సంతోషిస్తామని శంకర్ నాయక్ అన్నారు. రాజగోపాల్ రెడ్డి పదవికి, జానా రెడ్డి లేఖకు సంబంధం లేదని అన్నారు. జానా రెడ్డి లేఖ రాసిన మాట వాస్తవమేనని తెలిపారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలో ఉన్న మాజీ ఎమ్మెల్యేలు, ప్రస్తుత ఎమ్మెల్యేలు అందరూ కలిసి జానా రెడ్డిని కలిసి, అధిష్ఠానానికి ఫోన్ చేయమని విజ్ఞప్తి చేశారని చెప్పారు. అప్పుడు ఫోన్ చేయనని జానా రెడ్డి చెప్పారని తెలిపారు. కనీసం అధిష్ఠానానికి లేఖ అయినా రాయమని అడగ్గా.. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాకు ప్రాధాన్యత ఇవ్వాలని రాశారని వివరణ ఇచ్చారు. కానీ రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వొద్దని



లేఖలో ఎక్కడా రాయలేదని స్పష్టం చేశారు.మంత్రి పదవి విషయంలో మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నిన్న సంచలన వ్యాఖ్యలు చేశారు. తనకు అధిష్ఠానం మంత్రిపదవి ఇస్తానంటుంటే.. సీనియర్‌నేత జానారెడ్డి అడ్డం పడుతున్నారని ఆరోపించారు. ధర్మరాజులా ఉండాల్సిన వ్యక్తి.. ధ్రుతరాష్ట్రుడిలా వ్యవహరిస్తున్నారని తీవ్ర విమర్శలు గుప్పించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు చెందిన నేతలకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని అధిష్ఠానానికి జానారెడ్డి రాసిన లేఖపైనా రాజ్‌గోపాల్‌రెడ్డి మండిపడ్డారు. 30 ఏండ్లు మంత్రి పదవి అనుభవించిన జానారెడ్డికి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు మంత్రి పదవి ఇవ్వాలనే విషయం ఇప్పుడు గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు. భారత క్రికెట్ జట్టులో ఒక ఇంట్లో నుంచి ఇద్దరు క్రికెటర్లు ఉన్నట్టే... మంత్రివర్గంలో ఒకే కుటుంబం నుంచి ఇద్దరు మంత్రులుంటే తప్పా? ప్రశ్నించారు. మంత్రి పదవి అడుక్కుంటే వచ్చేది కాదని, కెపాసిటీతో వస్తుందని చెప్పారు. చం దూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గంలోనూ రాజగోపాల్‌రెడ్డి మంత్రి పదవిపై వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవి ఇచ్చే సమయంలో జానారెడ్డి అధిష్ఠానానికి లెటర్ పెట్టడంతో ప్రక్రియ మళ్లీ మొదటకు వచ్చిందని అసంతృప్తి వ్యక్తంచేశారు.

## సెర్ప్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**సిద్దిపేట పవర్:** తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (టీ సేర్ప్) ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించారు. చిగురుమామిడి, బొమ్మనపల్లి గ్రామాల్లో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, గాగిరెడ్డి పల్లెలో మండల ప్రత్యేక అధికారి, మండల పరిషత్ సూపరిండెంట్ కాజామోహినుద్దీన్, ఇందుర్తిలో ఎంపీఓ రాజశేఖర్ రెడ్డి, ఓబులాపూర్ లో వివో అధ్యక్షురాలు ఎండ్ర మహేశ్వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ నిబంధన ప్రకారము తే మశాతం, తాలు, చెత్త లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు.

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్



**సిద్దిపేట పవర్:** చీ భారతదేశంలోని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నిలిచారని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కొనియాడారు. గంగాధర మండలం మధురానగర్ లో సోమవారం నిర్వహించిన జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో సమ సమాజ నిర్మాణానికి అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే స్ఫూర్తి అని గుర్తు చేశారు.యువత అంబేద్కర్ వంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని సమాజంలో గొప్ప వ్యక్తులుగా ఎదగాలన్నారు. రాజ్యాంగ రచన ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టి, మైనార్టీలకు రిజర్వేషన్లు కల్పించడం ద్వారా వారి అభ్యున్నతికి కృషిచేసిన గొప్ప మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి: ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి




**సిద్దిపేట పవర్:** వడగండ్ల వానతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, నష్టపరిహారం అందించాలని జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం జనగామ మండలం సిద్దంకి, ఎల్లంల, పెంబర్తి గ్రామాల్లో ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వడగండ్ల వానకు నష్టపోయిన పంటలను వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వడగండ్ల వానకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, ఎకరాకు రూ.10 వేల నష్టపరిహారం అందించాలన్నారు. వానల వల్ల దెబ్బతిన్న పంటలను వ్యవసాయ శాఖ అధికారులు సర్వే చేయాలని వెల్లడించారు.

మామిడి, బత్తాయి, సపోటా తదితర పంటలు గాలి దుమారానికి పూర్తిగా ధ్వంసమయ్యాయని, వాటిని కూడా సర్వే జరిపి ఆ రైతులను కూడా నష్టపరిహారం చెల్లించాలని తెలిపారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, సంబంధిత మంత్రితో మాట్లాడామని, ఇక్కడి రైతులను ఆదుకోవాలని కోరినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రామారావు నాయక్, ఏడీఏ బీన, ఏవో కరుణాకర్, ఏఈఓ రిషిత, మాజీ మార్కెట్ చైర్మన్ బల్దే సిద్ధి లింగం, మండల పార్టీ అధ్యక్షుడు బైరగోని యాదగిరి గౌడ్, రైతుబంధు సమితి మాజీ మండలాధ్యక్షుడు బురెడ్డి ప్రమోద్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షురాలు బొల్లం శారద, మహిళా అధ్యక్షురాలు రేఖ, మండల ప్రధాన కార్యదర్శి నిమ్మల స్వామి, నాయకులు ఎర్ర సుజాత, దయాకర్, మడిపల్లి సుధాకర్ గౌడ్, పుప్పాల మల్లయ్య, కరుణాకర్, బోళ్ల అంజయ్య, కావిడే నగేష్, బీదర్ రవీందర్, నరేష్ యాదవ్, పాల్గొన్నారు.

### అంబేద్కర్ జయంతి అంటే పూలమాలలు వేయడం కాదు..

# ఆయన ఆశయాలు కొనసాగించాలి

**సిద్దిపేట పవర్:** చీకట్లో ఉన్న వారికి వెలుగు చూపిన మహనీయుడు అంబేద్కర్ అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. ప్రపంచంలోని గొప్ప విశ్వవిద్యాలయాల్లో ఆయన చదువుకున్నారని.. తాను సంపాదించిన జ్ఞానాన్ని దేశ ప్రజల కోసం, అట్టడుగు వర్గాల కోసం ఉపయోగించారని తెలిపారు. దేశంలోని ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించారని పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం కొల్లూరులో నిర్వహించిన అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. మహిళలకు కార్మికులకు దళిత గిరిజనులకు అన్ని వర్గాల్లో వెలుగు నింపాడని తెలిపారు. అందరం సమాన హక్కులు పొందుతున్నామంటే దానికి అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే కారణమని పేర్కొన్నారు. చదవండి, బోధించండి, సమీకరించండి, పోరాడండి అనే మంత్రాన్ని చెప్పాడని అన్నారు. దాన్ని ముందుకు తీసుకు పోవాల్సిన బాధ్యత అందరి మీద ఉందని తెలిపారు. చదువు లేకుంటే జీవితం లేదని అన్నారు. వివక్ష పై పోరాటం చేయాలని అంబేద్కర్ చెప్పారని అన్నారు. అంబేద్కర్ జయంతి అంటే పూల మాలలు వేయడం కాదు, వారి ఆశయాలను కొనసాగించాలని హరీశ్‌రావు సూచించారు. అంబేద్కర్ సిద్ధాంతాలు పాటించడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అంబేద్కర్ రాజ్యాంగమే దారి చూపిందని తెలిపారు. మెజార్టీ అనే పదాన్ని తొలగించి ఆర్టికల్ 3 ని రూపొందించారని.. లేదంటే మేము 119 మంది, ఏపీ ఎమ్మెల్యేలు 175 ఉన్నందుకు తెలంగాణ ఎప్పటికీ రాకపోవునని చెప్పారు. రాజ్యాంగాన్ని అంబేద్కర్ ముందు చూపుతో ఆలోచించి రాశారని.. అందువల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. అంబేద్కర్ అందరి వాడు కానీ తెలంగాణకు మరింత దగ్గరి వాడని చెప్పారు.




అందుకే సచివాలయానికి అంబేద్కర్ సచివాలయంగా కేసీఆర్ పేరు పెట్టారని గుర్తుచేశారు. దేశంలో ఏ సచివాలయం కూడా అంబేద్కర్ పేరు లేదని, మన తెలంగాణలో మాత్రమే ఉందని అన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారని అన్నారు.

# సిద్దిపేట జిల్లాలో ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**సిద్దిపేట పవర్**బడుగు, బలహీన వర్గాల కోసం యుద్ధం చేసిన ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, అంటరాని తనం, కులవివక్షలపై అలుపెరుగని పోరాటం చేసి అస్తిత్వ ఉద్యమాలకు దశ దిశను చూపిన స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు సిద్ధిపేట జిల్లాలో ఘనంగా జరిగాయి.బేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇవాళ ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆ మహానీయుడు చేసిన పోరాట పటిమను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అయ్యగల్ల రవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుర్ర నర్సింలు, మండల ఉపాధ్యక్షుడు బందారం సంతోష్, మండల ప్రధాన కార్యదర్శి మల్లేశం, టెంకంపేట నర్సింలు, కోశాధికారి కొన్నింటి లక్ష్మణ్, సెక్రెటరీ శివకుమార్, వివిధ సంఘాల నాయకుడు జోగు ఎల్లయ్య, తుడుం ప్రకాష్, ఉషనగల్ల ఎల్లం, గుని చంద్రం, మల్లగల్ల సాయిలు, తుడుం నరసింగరావు, తుడుం స్వామి, నర్సయ్య,శేఖర్, కూచిగారి రాములు,బండ్ల స్వామి,అయ్యగల్ల రవి తదితరులు పాల్గొన్నారు.అక్షరమే ఆయుధంగా ఉన్నత శిఖరాలను అధిరోహించిన విద్యా కుసుమం.. అసమానతలు, అంటరానితనం నిర్మూలనకై అహర్నిశలు పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త.. విభిన్న సంస్కృతుల భారత దేశ రాజ్యాంగాన్ని రూపొందించేందుకు విశేష కృషి చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ యావత్ ప్రపంచానికి స్ఫూర్తి ప్రధాత అని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుci జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా వెంకట్రావుపేటలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. తరతరాల భవిష్యత్తుకై రాజ్యాంగం ద్వారా బలమైన పునాది వేసిన అంబేద్కర్ స్ఫూర్తితో కేసీఆర్ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ప్రగతి కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తూ దళిత బాంధవుడిగా నిలిచారని తెలిపారు.అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగానే దళితబంధు కార్యక్రమానికి శ్రీకారం చుట్టి దేశానికి స్ఫూర్తి గా నిలిపిన ఘనత కేసీఆర్ గారికే దక్కుతుందన్నారు. కాంట్రాక్టు పనుల్లో, నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్లు కల్పించడం జరిగిందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం స్ఫూర్తి దాయకంగా నిలుస్తుందన్నారు.సచివాలయంకు అంబేద్కర్ నామకరణం చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డబ్బికారి పెంటోజీ, పులిగారి గణేష్, ఈదుగాళ్ల పర్శరాములు, బండారు స్వామి గౌడ్, సుతారి రాములు, సిరిసిల్లా రాజేశం, పాత్కుల బాలేష్, పులిగారి లక్ష్మణ్, పిట్ల వెంకటేష్, లింగం, చాకలి బాలయ్య, అజాం, వడ్డె నందు, అర్జున్, మల్లేశం, భాస్కర్, జహంగీర్, కనకయ్య, నాగరాజు, లక్ష్మణ్, నరేష్, రాంబాబు, శ్రీనివాస్, నరేష్, ఆంజనేయులు, వడ్డె మల్లేశం, కల్లెపు సుధాకర్, స్వామి, చంద్రం తదితరులు పాల్గొన్నారు.




## జార్జిరెడ్డి ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిద్దాం .!

■ సిద్దిపేటలో జార్జిరెడ్డి 53వ వర్ధంతి సభ..!!

**సిద్దిపేట పవర్**ఉస్మానియా అరుణతార కామ్రేడ్ జార్జిరెడ్డి ఉద్యమ స్ఫూర్తిని ఎత్తిపడుదాం అని టీపీటీఎఫ్ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ జి.తిరుపతి రెడ్డి,పీ.డీ.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి.శ్రీకాంత్ అన్నారు. సోమవారం సిద్ధిపేట ఉపాధ్యాయ భవన్ లో జార్జిరెడ్డి 53వ వర్ధంతి సభను పీ.డీ.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు దేవులపల్లి రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో కొనసాగిన ఆధిపత్య భావజాలానికి వ్యతిరేకంగా అట్టడుగు వర్గాల విద్యార్థుల హక్కుల కొరకు జార్జి ఉద్యమించాడని తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీలో ప్రజాస్వామిక వాతావరణం నెలకొల్పి, క్యాంపస్ విద్యార్థి సంఘ ఎన్నికల్లో బిగి పిడికిలి జెండాను ఎగురవేశాడని కొనియాడారు.

జార్జి సమానత్వ సమాజాన్ని కోరుకున్నాడని అందుకు దోపిడీ సమాజాన్ని కూల్చాలనుకున్నాడని దానికి కమ్యూనిజమే సరైన మార్గమని నమ్మి, చివరి వరకు ఆ సిద్ధాంత వెలుగులోనే కొనసాగాడని అన్నారు. నేడు జార్జి స్ఫూర్తితో విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా శాస్త్రీయ విద్యాసాధన కోసం విద్యార్థులంతా ఉద్యమించాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో కొహెడ మండల ఎంఈవో పద్మయ్య, టీపీటీఎఫ్ సిద్ధిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నరేందర్,రాష్ట్ర కౌన్సిలర్ జానకి రాములు,పీ.డీ.ఎస్.యు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.రమేష్, జి.గణేష్ ,టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎ.సత్యనారాయణ,ఎ.నరసింహ రెడ్డి, యండి.అజీజ్, ర్యాకం మల్లేశం,జిల్లా కార్యదర్శి జి. శివాజి , జిల్లా నాయకులు సాదత్ ఆలీ, గోపాలరెడ్డి , రవీందర్ రెడ్డి, శ్రీనివాస్,జి.రాజు,వెంకట్,నాగేశ్వర్, యండి మహమూద్, పి.చంద్రశేఖర్, రామచంంద్రం ,శ్రీనివాస్, రాజేందర్, కె.శ్రీనివాస్,జి. సుధాకర్ రెడ్డి,పీడీఎస్.యు పూర్వ ప్రస్తుత విద్యార్థి నాయకులు ఎండీ.అలి అక్బర్,విజయ్ కుమార్,ప్రశాంత్ ,శివ కుమార్,ఆనంద్,సురేందర్,స్వామి పాల్గొన్నారు.



## చలివేంద్రం ప్రారంభం

**సిద్దిపేట పవర్**కొమురవెల్లి కొమురవెల్లి మండల కేంద్రంలో BRR ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి ప్రారంభించాడు. ఈ సందర్భంగా కొమురవెల్లి మల్లన్న దర్శనం వచ్చే భక్తులతో పాటు ప్రయాణికులు, బాటసారులు వేసవి నేపథ్యంలో దప్పికను తీర్చుకునేందుకు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాగా చలివేంద్రంలో నీళ్లు తాగిన పలువురు BRR ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి ని అభినందించడంతో పాటు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కొమురవెల్లి మండల నాయకులూ మరియు BRR ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు



## పుల్లూరు బండ స్వయం భూ లక్ష్మీ నసింహ స్వామి క్షేత్రం లో ఘనంగా స్వాతి నక్షత్ర ఉత్సవం

**సిద్దిపేట పవర్**సిద్దిపేట మండలం పుల్లూరు బండ శ్రీ స్వయంభూ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో స్వాతి నక్షత్ర ఉత్సవం ఘనంగా జరిగింది. సోమవారం ఉదయం స్వయంభూ లక్ష్మీనరసింహ స్వామికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. దేవాలయ వంశపారంపర్య అర్చకులు కలకుంట్ల రంగాచార్య, పొడిచేటి పొడిచేటి శ్రీనివాసాచార్యులు, విజయ్ కుమార్, కలకుంట్ల నచికేత, జయదేవ్ సాయి ల నేతృత్వంలో ఉదయం స్వామివారికి పంచామృతాలతో నవ కలశ అభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం ఉత్సవమూర్తులని దేవాలయ ఆవరణలో అలంకరించి ఉంచి సుదర్శన నరసింహ హోమం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవంలో సిద్ది పేట, పుల్లూరు గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు. లక్ష్మీనరసింహస్వామి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం రోజున శ్రీ పుల్లూరు బండ స్వయంభూ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో స్వాతి నక్షత్రం నిర్వహించడం చాలా సంవత్సరాలుగా జరుగుతున్నది.అందులో భాగంగానే దేవాలయ వంశపారంపర్య అర్చకులు ఆధ్వర్యంలో సంప్రదాయ శాస్త్రబద్ధంగా ఈ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

## మహా మృత్యుంజయ యజ్ఞం నిర్వహించడం అభినందనీయం

**సిద్దిపేట పవర్**విశ్వశాంతి కోసం బర్దిపూర్ దత్తగిరి మహా రాజ్ ఆశ్రమంలో ప్రతీ నెల బహుళ విదియ రోజున మహా మృత్యుంజయ యజ్ఞం నిర్వహించడం అభినందనీయమని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. ఇవాళ ఆశ్రమ ఆవరణలో నిర్వహించిన మృత్యుంజయ లక్ష జప యజ్ఞం, శివపార్వతుల కళ్యాణానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.జ్యోతిర్లింగాలకు, దత్తాత్రేయ స్వామి, అత్రి అనసూయ, పంచ వృక్షాలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అంతకుముందు ఉదయం గోపూజ, గణపతి పూజ, రుద్రాభిషేకం, మహా మంగళహారతి అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యజ్ఞశాలలో మహా మృత్యుంజయ ప్రారంభించారు.భక్తులు శ్రీ మహా మృత్యుంజయ మంత్రాన్ని లక్షసార్లు పారాయణం చేశారు. మధ్యాహ్నం 2:01 నిమిషాలకు మహా మృత్యుంజయ యాగం మంగళహారతి నిర్వహించి పూర్ణాహుతి చేశారు. ఎమ్మెల్యేకు ఆశ్రమ పీఠాధిపతి అవధూతగిరి మహారాజ్ పూలమాల శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## బిఆర్ఎస్ నాయకున్ని పరామర్శిన ఎమ్మెల్యే- పల్లా

**సిద్దిపేట పవర్**కొమురవెల్లి మండలం గురవన్నపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉద్యమకారుడు చేర్యాల మండల మాజీ కో ఆప్షన్ నెంబర్ మహమ్మద్ మియా ఇటీవల మరణించగా వారి కుమారుడు BRS నాయకులు హర్షద్ వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు. వారి వెంట గ్రామ బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అందరివాడు.. తెలంగాణకు మరింత దగ్గరివాడు: హరీశ్‌రావు



**సిద్దిపేట పవర్**విద్య లేనిదే విముక్తి లేదనే సిద్ధాంతాన్ని అంబేద్కర్ నమ్ముకున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. అమెరికాలో, యూకేలో ఉన్నత విద్య అభ్యసించిన ఆయన.. తాను చదువుకున్న విద్యను చీకట్లో ఉన్న ప్రజలను వెలుగులోకి తెచ్చేందుకు ఉపయోగించారని కొనియాడారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సిద్దిపేట అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. చదువు, బోధించు, సమీకరించు, పోరాడు అనే మంత్రాన్ని అంబేద్కర్ మనకు బోధించాడని అన్నారు.అంబేద్కర్ భిక్ష వల్ల వివిధ రంగాల్లో ఎంతో మంది గొప్ప అవకాశాలు పొందారని హరీశ్‌రావు అన్నారు. అమెరికా వంటి దేశంలో మహిళలకు చాలా సంవత్సరాలు ఓటు హక్కు ఉండేది కాదు, కానీ స్వతంత్ర భారతంలో అన్ని వర్గాలకు ఓటు హక్కు కల్పించారని తెలిపారు. తెలంగాణ ఏర్పాటుకు అంబేద్కర్ రాజ్యాంగమే దారి చూపిందని అన్నారు. మెజార్టీ వర్గం ఒప్పుకుంటేనే విభజన జరగాలని నాడు అందరూ అంటే, మెజార్టీ అనే పదాన్ని లేకుండా చేశారని చెప్పారు. ఆర్టికల్ 3ని రాజ్యాంగంలో చేర్చి తెలంగాణ ఏర్పాటుకు కృషి చేశారని అన్నారు.

## దిగ్విజయంగా ముగిసిన రాజ్యాంగ పరిరక్షణ యాత్ర

■ చిన్నకోడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్



**సిద్దిపేట పవర్**జై భీమ్ జై బాపు జై సంవిధాన్ అనే నినాదం తో ప్రారంభమైన రాజ్యంగా పరిరక్షణ యాత్ర చిన్నకోడూరు మండల పరిధిలోని వివిధ గ్రామల్లో మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో చేయడం జరిగింది ఈ సందర్భంగా ఈ రోజు అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని మండలకేంద్రం లోని అంబేద్కర్ విగ్రహానికి మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు అంతేకాకుండా వారు మాట్లాడుతూ పార్లమెంట్ లో బీజేపీ ఎంపీ అమిత్ షా రాజ్యాంగాన్ని, రాజ్యంగా నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారిని అవమాణించిన బీజేపీ పార్టీని దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రల్లో, ప్రతి గ్రామంలో బీజేపీ పార్టీ అవలంబిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక నిర్ణయాలను ప్రతి పౌరుడికి తెలియపరచి బీజేపీ పార్టీని గ్రామ స్థాయిలోనే బొందపెట్టాలని పిలుపునిచ్చిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే గారు రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ గార్ల ఆదేశాల మేరకు గత 13 రోజులు గా చిన్నకోడూరు మండల పరిధిలోని 25 గ్రామపంచాయతీలు 4 ఆమ్లెట్ గ్రామాలు దాదాపు 30 గ్రామాల్లో రాజ్యాంగా పరిరక్షణ పాద యాత్ర ను దిగ్విజయంగా ముగించారు ఈ కార్యక్రమం లో మండల ఉప అధ్యక్షులు సంధబోయిన పర్షరాం, sc సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, ఫిషర్మెన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్, వికలాంగుల విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగిరాల రాజు, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల ఉప అధ్యక్షులు ఉడుత ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు ఉడుత జయంత్, సీనియర్ నాయకులు నముండ్ల వినోద్, మిట్టపల్లి కనకరాజ్, నాయకులు కొమ్ము ఎల్లయ్య,కొమ్ము రాజు, రాజా వర్ధన్ రెడ్డి, ఎల్లారెడ్డి, దత్తు, మీసం రాకేష్,కోలన్ గణేష్, గుడిమల్ల మల్లేశం, మహమ్మద్ సలీం, ప్రభాకర్,, కనకయ్య, హరిబాబు, నక్కరాజు, దేవరాయ చంద్రశేఖర్, బర్ల స్వామి, మంద శ్రీకాంత్, అనిల్ పాల్గొన్నారు

## బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు !!



**సిద్దిపేట పవర్** కొమురవెల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల ఉపాధ్యక్షుడు బ్రాహ్మండ్ల పల్లి బాబు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్134వ జయంతినీ పురస్కరించుకొని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల నాయకులు బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బూరుగోజు నాగరాజు అసెంబ్లీ కన్వీనర్ దండాల లక్ష్మారెడ్డి సీనియర్ నాయకులు దండ్యాల బిక్షపతి రెడ్డి బీజేవైఎం అధ్యక్షుడు సనాది కర్ణాకర్ పుట్ట కనకయ్య కొంతం రాజు దండు బాలచందర్ నరేందర్ రెడ్డి స్వప్న రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## దేశ సేవ కోసం తమ బిడ్డలను తయారు చేయాలి



**సిద్దిపేట పవర్**త ల్లులు దేశ సేవ కోసం తమ బిడ్డలను తయారు చేయాలని సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్ అన్నారు. శనివారం అహల్యాబాయ్ హోల్కర్ గారి 300 వ జయంతి పురస్కరించుకొని సిద్ధిపేటలోని టిటిసి భవన్ లో సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో ఆమె జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో అప్పల ప్రసాద్ ప్రధాన వక్తగా పాల్గొని మాట్లాడారు. తల్లులు తమ బిడ్డలను దేశ సేవ కోసం వినియోగించడం ద్వారా ఆ బిడ్డలు దేశ క్షేమం కోసం తెగించి పోరాడి అమరులైనారని వారి త్యాగాల ఫలితంగా మనం ఇప్పుడు స్వేచ్ఛగా జీవిస్తున్నామని అన్నారు. ఎందరో మహనీయుల చరిత్రలు పాఠ్యాంశాలలో చేర్చకపోవడం వలన మన భవిష్యత్ తరాలు వారి స్ఫూర్తిని పొందలేకపోవుచున్నారని అన్నారు. అహల్యాబాయ్ హోల్కర్ ఒక మేకలు కాసే కుటుంబంలో జన్మించిన కూడా ఆమె శివ భక్తి,పట్టుదల కారణంగా ఒక మహారాజు భార్యగా చేసుకున్నాడని అన్నారు. కొద్దికాలంలోనే ఆమె మామ భర్త మరణం తో ఆమె రాజ్య భారాన్ని మోసిందని అన్నారు. ఒక్క మహిళగా రాజ్యపాలన చేసిన ఆమె పటిమ పట్టుదల సేవాభావంతో దేశ ప్రజల మన్ననలు పొందిందని అన్నారు.300 సంవత్సరంల క్రితమే ఆమె పాలనలో రైతులకు ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన వారికి పరిహారాన్ని అందజేసిందని అన్నారు. చేనేతను అభివృద్ధి చేసిందని పద్మశాలీల కోసం చేనేతను అభివృద్ధి చేయుటకు మహేశ్వరం పట్టణాన్ని నిర్మించిందని అన్నారు. ముస్కరుల దాడులకు భిన్నమైన హిందూ దేవాలయాలను పునర్నిర్మించిందని. దేవాలయాల ప్రాంతాలలో ధర్మశాలలను కట్టించిందని అన్నారు. బద్రీనాథ్ ,కేదారినాథ్ లలో కూడా ధర్మశాలలు కట్టించిందని అన్నారు. 33 సంవత్సరాలు రాజ్యపాలన చేసిందని ఆమె పాలనలో మహిళా సైన్యాన్ని కూడా ఏర్పాటు చేసుకున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రదర్శించిన విద్యార్థుల బాలబాలికల సంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ముద్దులను చేశాయి. ఈ కార్యక్రమంలో సామాజిక సమరస్తా వేదిక రాష్ట్ర మహిళా ఈ భాగం అధ్యక్షురాలు రుక్మిణి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిద్ది పేట జిల్లా సామాజిక సమరసత వేదిక కన్వీనర్ కన్వీనర్ మాల రమేష్, అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ అరవింద్, సంతోష్, జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, వీరారెడ్డి, బీర్కూరి మనోహర్, విజయభాస్కర్ బాలయ్య, సంతోష్, సుమన్, యాదగిరి,, తోట సతీష్, తదితరులు పాల్గొన్నారు.